సాక్షి
విజయనగరం
ఆదివారం । 28 । ఏప్రిల్ । 2024



కాంట్రాక్ట్ లెక్చరర్ల జీవితాల్లో.. వేతన వెలుగులు - 8లో

కాంట్రాక్టు అధ్యాపకులకు ప్రభుత్వం ఉద్యోగ, వేతన భరోసా కల్పించింది.



ప్రమాదంలో మానవ జీవితం

వాతావరణంలో వస్తున్న మార్పులతో భూ సంరక్షణ మానవ మనుగడకు సవాల్ విసురుతోందని గిరిజన యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ టీవీ కట్టిమణి అన్నారు. - 8లో



స్వీప్ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

విజయనగరం జిల్లాలో ఓటింగ్ శాతాన్ని పెంచడం, శతశాతం ఓటింగ్ నమోదు చేయించే దిశగా కలెక్టర్ నాగలక్ష్మి ప్రత్యేక చర్యలు చేపట్టారు. - 8లో

న్యూస్‌రీల్

ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభం



విద్యార్థులకు వేసవి ఉచిత శిక్షణ శిబిరం

బొబ్బిలి: పట్టణంలోని మాజీ సైనికుల సంక్షేమ సంఘం, గ్రీన్‌బెల్ట్ సొసైటీ, యూటీఎఫ్ సంయుక్తంగా పదో తరగతికి అప్‌గ్రేడ్ అవుతున్న విద్యార్థులకు వేసవి ఉచిత శిక్షణ తరగతులను శనివారం ప్రారంభించారు. స్థానిక వాసు జూనియర్‌కాలేజీలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈఓలు సీహెచ్ లక్ష్మణరావు, గొట్టాపు వాసు, నిర్వాహకులు కె.విజయగౌరి, వి.ఎస్.శర్మ, ఎస్వీ రమణమూర్తి విద్యార్థులకు పలు సూచనలిచ్చారు. చదుతోనే భవిత బంగారమవుతుందన్నారు. శిబిరంలో రౌతు వాసుదేవరావు, కిరణ్ కుమార్, ప్రసన్న కుమార్, మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎన్నికల పరిశీలకుడు

బొబ్బిలి: జిల్లా ఎన్నికల పరిశీలకుడు పర్వేజ్ ఇక్బాల్ రోహిల్లా బొబ్బిలి పట్టణంలోని 74, 75 పోలింగ్ కేంద్రాలను శనివారం పరిశీలించారు. గొల్లపల్లిలో ఉన్న పోస్టల్ బ్యాలెట్‌లను వినియోగించే పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన సలహాలు, సూచనలను ఆర్డీఓ ఎ.సాయిశ్రీ, సిబ్బందికి తెలియజేశారు.

ఎన్నికల సిబ్బందికి విధుల కేటాయింపు



ఆన్‌లైన్‌లో ర్యాండమైజేషన్ చేసిన జాబితాను పరిశీలిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి, ఎన్నికల సాధారణ పరిశీలకులు

విజయనగరం అర్బన్: వచ్చేనెల 13న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు నియోజకవర్గాల వారీగా సిబ్బంది కేటాయింపు ప్రక్రియ శనివారం పూర్తయ్యింది. కలెక్టర్ కార్యాలయంలోని నేషనల్ ఇన్‌ఫార్మేటిక్ సెంటర్‌లో ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా జిల్లాలో 12,522 మంది ఎన్నికల సిబ్బందిని నియోజకవర్గాలకు కేటాయించే ప్రక్రియను కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ఎన్నికల సాధారణ పరిశీలకులు హనీష్‌ఛాబ్రా, సీతారాం జాట్ తదితరుల సమక్షంలో ఎన్‌ఐసీ అధికారులు నిర్వహించారు. మహిళా ఉద్యోగులకు వారు పనిచేస్తున్న నియోజకవర్గ పరిధిలోని వేరొక మండలంలోను, పురుషులకు ఇతర నియోజకవర్గాల్లో ఎన్నికల విధుల్లో నియమించారు. పీఓ, ఏపీఓలను 2,087 చొప్పున, ఇతర పోలింగ్ సిబ్బంది 8,348 మందికి విధులు కేటాయించినట్టు కలెక్టర్ తెలిపారు. మూడో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ వచ్చేనెల 11వ తేదీన జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జేసీ కె.కార్తీక్, అసిస్టెంట్ కలెక్టర్ బి.సహదిత్ వెంకట్ త్రివినాగ్, డీఆర్వో ఎస్.డి. అనిత, ఎన్‌ఐసీ అధికారులు నరేంద్ర, బాల సుబ్రహ్మణ్యం, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రభాకరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో పర్యాటక శోభ



జగతపల్లి వ్యూ పాయింట్

సీతంపేట: అబ్బురపరిచే అందాలు, ఆహ్లాదాన్నిచ్చే కొండలు, వాటి మధ్య హొయలొలికించే జలపాతాలు, అక్కడే ఉండే వ్యూపాయింట్లు సీతంపేట ఏజెన్సీ సొంతం. ముఖ్యంగా సీతంపేట ఏజెన్సీ పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తుంది. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏజెన్సీలో టూరిజాన్ని బాగా అభివృద్ధి చేయాలని ఇక్కడ పర్యాటకానికి అనువైన ప్రదేశాలున్నాయని స్థానిక ఎమ్మెల్యే విశ్వసరాయి కళావతి అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యాటకానికి నిధులు వెచ్చించారు. రూ.2 కోట్లతో సీతంపేటలో గిరిజన మ్యూజియం నిర్మాణంలో ఉంది. రూ.కోటితో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని, సుమారు రూ.కోటి వ్యయంతో ఆడలి వ్యూపాయింట్ నిర్మించారు. జగతల్లి హిల్ రిసార్ట్ పనులు జరుగుతున్నాయి. దీనికి కూడా రూ. కోటికి పైగా నిధులు వెచ్చించారు. మెట్టుగూడ జలపాతానికి దాదాపు రూ.50 లక్షలు వెచ్చించి సుందరంగా తీర్చిదిద్దారు.

జగన్..ఓ నమ్మకం

- గడపగడపనా సంక్షేమ వికాసం
- విజయనగరం జిల్లా అభివృద్ధికి బాటలు
- చిరుద్యోగులకూ ఊరట
- వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోపై అన్ని వర్గాల్లో హర్షాతిరేకాలు

విజయనగరం అర్బన్/నెల్లిమర్ల రూరల్/ పూసపాటిరేగ/ విజయనగరం ఫోర్ట్/వేపాడ:

వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అంటే ఓ నమ్మకం. మాట ఇస్తే నెరవేర్చుతారన్న విశ్వాసం. బడుగు, బలహీన వర్గాలకు ఓ భరోసా. 2019లో జరిగిన ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారు. సంక్షేమ, అభివృద్ధి పాలనతో ప్రజల గుండెల్లో చోటు సంపాదించారు. మే 13న జరగనున్న 2014 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గత సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే.. అన్నివర్గాల ప్రజలకు మరింత మేలు కలిగేలా వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోను శనివారం విడుదల చేశారు. ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న చిరుద్యోగులకు ఊరట కలిగించేలా ప్రభుత్వ పథకాలపై నిర్ణయం తీసుకున్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాలకు అధిక ప్రాధాన్యమిచ్చారు. గడపగడపనా సంక్షేమ వికాసం కొనసాగుతుందని స్పష్టం చేయడంతో అన్ని వర్గాల ప్రజల నుంచి హర్షం వ్యక్తమవుతోంది.



ఆసక్తిగా.. ఆత్మవిశ్వాసంతో...

నెల్లిమర్ల రూరల్: రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తమ ఎన్నికల మేనిఫెస్టోను శనివారం విడుదల చేసిన సంగతి తెలిసిందే. సీఎం జగనన్న ప్రసంగాన్ని మండల వాసులు టీవీల్లో ఆసక్తిగా తిలకించారు. ప్రజోపయోగకరమైన హామీలను ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేశారు. జగనన్న హామీ ఇచ్చారంటే నెరవేర్చినట్టేనని పేర్కొన్నారు. చనమళ్లపేట గ్రామంలోని ఓ ఇంట్లో చిన్నారుల నుంచి పెద్దల వరకు సీఎం ప్రసంగాన్ని ఆసక్తిగా తిలకిస్తున్న దృశ్యాన్ని చిత్రంలో చూడొచ్చు.



మరింత సంక్షేమం, అభివృద్ధికి అవకాశం



వైఎస్సార్‌సీపీ అధినేత, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టో మరింత సంక్షేమం, అభివృద్ధికి ఆస్కారం కల్పిస్తోంది. వచ్చే ఐదేళ్లలో పేదరికం తగ్గనుంది. జగన్‌మోహన్‌రెడ్డి ఏది చెప్పినా నెరవేర్చుతారు. ప్రజల్లో ఆయనపై విశ్వసనీయత ఉంది. నవరత్నాలు ప్లెస్ పేరుతో మేనిఫెస్టోలో అమ్మ ఒడి, విద్యాకానుక, విద్యాదీవెన, మహిళాభివృద్ధికి పొదుపు సంఘాల రుణవడ్డీ మాఫీ, చేయూత, ఈబీసీ వంటి పథకాల్లో ప్రోత్సాహకాలు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం అభినందనీయం. విశాఖనే రాజధానిగా చేస్తామని మేనిఫెస్టోలో పేర్కొనడం ఆనందదాయకం. – హనుమంతు లజపతిరాయ్, రాష్ట్ర పరిపాలన వికేంద్రీకరణ జేఏసీ చైర్మన్

ప్రజారోగ్యానికి ప్రాధాన్యం



ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇచ్చేలా సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టో ఉంది. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్య ఖర్చు పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.25లక్షలకు పెంచారు. కిడ్నీ, లివర్, గుండె మార్పిడి వంటివి కూడా ఆరోగ్యశ్రీలో చేయించుకోవడానికి అవకాశం కలుగుతుంది. ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయి.
– జాగరపు అప్పారావు, మదనాపురం గ్రామం

జగన్ చెబితే.. చేస్తాడంతే..



జగన్‌మోహన్‌రెడ్డి ఏది చెబితే అది చేస్తాడు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి మరో ఐదేళ్ల అధిక ప్రాధాన్యమిచ్చేలా మేనిఫెస్టో విడుదల చేయడం శుభదాయకం. గ్రామంలో ఎస్సీ జనాభా 50 శాతం ఉంటే ప్రత్యేక పంచాయతీలు ఏర్పాటుచేస్తామని పేర్కొనడం ఆనందదాయకం. గతంలో చంద్రబాబునాయుడు ఎస్సీల్లో ఎవరుపుట్టాలని కోరుకుంటారంటూ హేళన చేశారు. ఎస్సీలను చిన్నచూపు చేసే చంద్రబాబుకు బుద్ధిచెబుతాం.
– రేగాన శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ స్పోక్స్ పర్సన్

మహిళా సంక్షేమానికి పెద్దపీట



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గతంలో మహిళా సంఘాలకు ఇచ్చిన రుణాలు 4 విడతలుగా మాఫీ చేస్తానంటూ ఇచ్చిన మాటకు కట్టుబడి మాఫీ చేశారు. తొలుత చెప్పక పోయినా తర్వాత రూ.3లక్షల రుణం వరకూ వడ్డీ మినహాయింపు ఇచ్చారు. ఇప్పుడు కూడా వడ్డీ మాఫీ కొనసాగిస్తామంటూ చెప్పడం సాహసోపేత నిర్ణయం. జగన్ మేనిఫెస్టో ప్రకటించారంటే అది అమలైనట్టే లెక్క.
– చింతాడ భవాని, కోటమ్మతల్లి మహిళా పొదుపుసంఘం, కొటానవీధి, ఎస్.కోట

మత్స్యకారులకు భరోసా



మత్స్యకార భరోసా సాయం రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచుతామని వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోలో పేర్కొనడం సంతోషదాయకం. వేట నిషేధ కాలంలో ఐదేళ్లలో మత్స్యకార కుటుంబాలకు రూ.లక్షవరకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుంది. మత్స్యకారుల మీద ముఖ్యమంత్రి అభిమానం చాటుకున్నారు.
– బర్రి చినఅప్పన్న, జిల్లా మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు, విజయనగరం

అక్కచెల్లెమ్మలకు ఆర్థిక సంక్షేమం



జగనన్న అక్కచెల్లెమ్మల ఆర్థిక సంక్షేమానికి ఐదేళ్ల పాటు పద్దారు. వివిధ పథకాల కింద మేలు చేశారు. ఇప్పుడు కూడా మేనిఫెస్టోలో మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యమిచ్చి మహిళా పక్షపాతిగా నిరూపించుకున్నారు. జగనన్న చేస్తాడంటేనే చెబుతాడు. – పొదుగు ఈశ్వరమ్మ, చిరతపాలెం, వేపాడ మండలం

రైతన్నకు ఆర్థిక దన్ను



చరిత్రలో మొదటిసారిగా సీజన్‌వారీగా రైతుకు పెట్టుబడి సాయం అందించిన ఘనత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డిదే. వైఎస్సార్ రైతు భరోసా కింద ఇన్నాళ్లు ఇచ్చిన రూ.13,500ను రూ.16వేలకు పెంచడం సంతోషదాయకం. ఇప్పటికే ఆర్‌బీకేల ద్వారా విత్తనాలు, ఎరువులు అందుతున్నాయి. పంట కొనుగోలు జరుగుతుంది. చంద్రబాబునాయుడు ఏ హామీ ఇచ్చినా నెరవేర్చుతారన్న నమ్మకం ఉండదు. జగన్ మాటిస్తే అది శాసనమే.
– చలుమూరు వాసుదేవరావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు

సంక్షేమ పాలనకు పట్టం కట్టండి



జమ్ము ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి బొత్స సత్యనారాయణ, పక్కన జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

- మాట తప్పని మడమ తిప్పని నేత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి
- మంత్రి బొత్స సత్యనారాయణ

గుర్ల: జగన్ అంటేనే నమ్మకమని, సంక్షేమ అభివృద్ధి పాలనకు పట్టం కట్టాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ కోరారు. గుర్ల మండలంలోని జమ్ము, జమ్ముపేట, గిరడ గ్రామాల్లో ఆయన శనివారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆయా గ్రామాల ప్రజలు మంత్రికి పూలమాలలు వేస్తూ, హారతులు ఇస్తూ ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి మాటిస్తే ఆచరణలో పెట్టడమే ఆయనకు తెలిసిన సిద్ధాంతమన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఆమలు చేసి మహిళలు, రైతులు, అన్ని వర్గాల ప్రజల మన్ననలు అందుకున్నారన్నారు. డ్వాక్రా మహిళలకు నాలుగు విడతలుగా రుణమాఫీ నగదు అందజేసి ఆర్థిక స్వావలంబన కల్పించిన ఘనత జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఐదేళ్లలో అర్హులైనా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించామని, అటువంటి పాలన మళ్లీ రావాలంటే సీఎంగా జగన్‌మోహన్ రెడ్డిని గెలుపించుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. టీడీపీ నేతలు గ్రామాల్లోకి వస్తే గతంలో ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించాలన్నారు. ఎన్నికల వేళ వారు చెప్పే అబద్ధాలను నమ్మొద్దన్నారు. వైఎస్సార్ రైతు భరోసా కింద వచ్చే ఏడాది నుంచి రూ.16వేలు ఇస్తామని జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోలో పేర్కొన్నారన్నారు. జమ్ములోని భూ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ జమ్ము, జమ్ముపేట, నాగళ్లవలస గ్రామాలకు విద్యుత్ సమస్య పరిష్కారానికి నాగళ్లవలసలో ప్రత్యేకంగా సబ్‌స్టేషన్ ఏర్పాటుకు కృషిచేశామన్నారు. జమ్ములో సుమారు రూ. 2.50 కోట్ల ఖర్చుతో మౌలిక సదుపాయాలు కల్పించినట్టు వెల్లడించారు. మే 13న జరిగే ఎన్నికలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి బొత్స సత్యనారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో ధీరా ఫౌండేషన్ అధినేత బొత్స సందీప్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కె.వి సూర్యనారాయణ రాజు, జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడు, జేసీఎస్ కన్వీనర్లు బెల్లాన బంగారునాయుడు, కెంగువ మధుసూదనరావు, నాయకులు వరదా ఈశ్వరరావు, తోట తిరుపతిరావు, అంబళ్ల చిన్నారావు, జమ్ము, జమ్ముపేట, గరిడ సర్పంచ్‌లు గొర్లె నరసింహమూర్తి, కురుమనెల్లి వరలక్ష్మి, తిరుమరెడ్డి సూరిబాబు, స్థానిక నేతలు కురుమునెల్లి శ్రీనువాసరావు, జమ్ము రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఇంటింటి ప్రచారం



అలుగుబిల్లిలో ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుకు మద్దతుగా ప్రచారం చేస్తున్న మహిళలు

శృంగవరపుకోట: వైఎస్సార్‌సీపీ ఎస్.కోట నియోజకవర్గ అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావుకు మద్దతుగా మహిళలు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. జీసీసీ చైర్‌పర్సన్ డా.శోభాస్వాతిరాణి, జెడ్పీటీసీ సభ్యురాలు ఎం.వెంకటలక్ష్మి, కృష్ణాపురం సర్పంచ్ ఎం.యామినీదేవి, డి.పార్వతి, వార్డు మెంబర్ బి.ఎర్నమ్మ, ఎ.సత్యకృష్ణవేణి, పోతనాపల్లి సర్పంచ్ కె.వెంకటరావు, మాజీ సర్పంచ్ మోడి కాశీవిశ్వనాథం, ఆలుగుబిల్లి వెంకటరావు, రంధి అనంత్, తదితరులు ఆలుగుబిల్లి గ్రామంలో శనివారం ఇంటింటి ప్రచారం చేశారు.

ప్రభుత్వ సంక్షేమ పాలనను వివరించారు. ఫ్యాన్‌గుర్తుకు ఓటేసి సంక్షేమ, అభివృద్ధి పాలనకు మద్దతు తెలపాలని కోరారు.

మేలుకొలుపు

- వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన 2024 మేనిఫెస్టో ఆచరణాత్మకం
- ప్రజల జీవన ప్రమాణాల మెరుగుకు దిక్సూచి
- 2019 మేనిఫెస్టో మాదిరిగానే శతశాతం అమలుకు అవకాశం
- భోగాపురం ఎయిర్‌పోర్ట్, సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి అవకాశం
- సంక్షేమ పథకాలను మరింత మెరుగుపరచడమే లక్ష్యం
- టీడీపీది ఇతర రాష్ట్రాల నుంచి కాపీ పేస్ట్ మేనిఫెస్టో
- వైఎస్సార్ సీపీ డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్ మజ్జి శ్రీనివాసరావు



సాక్షి ప్రతినిధి, విజయనగరం: వెనుకబడిన ఉమ్మడి విజయనగరం జిల్లా సహా ఉత్తరాంధ్ర అభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుకు దిక్సూచిగా ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన 2024 ఎన్నికల మేనిఫెస్టో ఉందని వైఎస్సార్‌సీపీ డిప్యూటీ రీజనల్ కో ఆర్డినేటర్, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. విశాఖను రాష్ట్ర పరిపాలనా రాజధానిగా చేస్తామని, రాష్ట్రాభివృద్ధికి గ్రోత్ ఇంజిన్‌గా తీర్చిదిద్దుతామని మేనిఫెస్టోలో విస్పష్టంగా పేర్కొనడం ముఖ్యమంత్రి కార్యదీక్షకు నిదర్శనమని చెప్పారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి దోహదంచేసే ఈ నిర్ణయానికి వర్గాలకు అతీతంగా ప్రజలందరూ మద్దతు పలకాలని కోరారు. సాలూరులోని ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర నివాసంలో మంగళవారం మీడియాతో మజ్జి శ్రీనివాసరావు మాట్లాడారు. 2019 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలే గాక ఇవ్వని హామీలను శతశాతం అమలుచేసిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని చెప్పారు. వాటితో నాణ్యమైన విద్య, వైద్యం ప్రజలకు అందుబాటులోకి వచ్చాయన్నారు. రైతులకు మెరుగైన ప్రయోజనాలు సాధ్యమయ్యాయని చెప్పారు. అన్నివర్గాల ఆకాంక్షలను, వారి విన్నపాలను పరిగణనలోకి తీసుకొని సంపూర్ణ అధ్యయనం చేసిన తర్వాత 2024 ఎన్నికల మేనిఫెస్టోను పార్టీ రూపొందించినట్టు వివరించారు. 2019 నాటి పథకాలను మరింత మెరుగుపరచి కొనసాగించడమే గాక, పెరిగిన ధరలకు అనుగుణంగా మార్పులుచేర్పులు చేయడం హర్షణీయమన్నారు. తమది టీడీపీ మాదిరిగా కేవలం అధికారం కోసమే ఇతర రాష్ట్రాల నుంచి కాపీపేస్ట్ చేసిన మేనిఫెస్టో కాదన్నారు. రాష్ట్రంలో ప్రతీ మహిళ తమ కుటుంబాలను ఆర్థికంగా నిలబెట్టేలా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేలా మేనిఫెస్టో ఉందన్నారు. ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించాలనే సంకల్పాన్ని చాటిచెబుతోందని వ్యాఖ్యానించారు. ప్రజల ఆర్థిక నేపథ్యంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ నిండు నూరేళ్ల జీవించేలా వైద్య భరోసా ఇస్తున్నారన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రతి నియోజకవర్గంలోనూ స్కిల్ హబ్ ఏర్పాటు చేయడమనేది ముఖ్యమంత్రి తీసుకున్న సాహసోపేత నిర్ణయమనే చెప్పాలన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల పెండింగ్ పనులను పూర్తిచేస్తామని హామీ ఇవ్వడం శుభసూచకమన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు కూడా 2025 నాటికల్లా పూర్తి చేస్తామనే సంకల్పం తీసుకోవడం అభినందనీయమని చెప్పారు. ప్రతి ఒక్కరికీ భరోసా ఇచ్చేలా ఉన్న వైఎస్సార్‌సీపీ 2024 ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలంతా పరిశీలించాలని, తమ ఓటు ద్వారా మద్దతు తెలపాలని మజ్జి శ్రీనివాసరావు కోరారు.

ప్రశాంతంగా పాలిసెట్

- 87.49 శాతం మంది హాజరు
- దరఖాస్తు చేసుకున్న వారు 8,907 మంది కాగా హాజరైన వారు 7,794 మంది

విజయనగరం రూరల్: 2024 విద్యా సంవత్సరంలో పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాలకు శనివారం నిర్వహించిన పాలిసెట్–2024 ప్రశాంతంగా ముగిసింది. ప్రవేశ పరీక్షకు జిల్లాకు చెందిన 8,907 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. విజయనగరం, గజపతినగరం, బొబ్బిలిలోని 24 కేంద్రాల్లో నిర్వహించిన ప్రవేశ పరీక్షకు 7,794 మంది హాజరు కాగా, 2,387 మంది గైర్హాజరయ్యారు.

- విజయనగరం జిల్లా కేంద్రంలోని 11 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షకు 4,101 మంది హాజరు కాగా 419 మంది గైర్హాజరయ్యారు. వీరిలో బాలురు 2387 మంది, బాలికలు 1714 మంది పరీక్ష రాశారు.
- బొబ్బిలిలోని 7 కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షలకు 2002 మంది హాజరు కాగా 346 మంది గైర్హాజరయ్యారు. వీరిలో బాలురు 1279 మంది, బాలికలు 723 మంది పరీక్ష రాశారు.
- గజపతినగరంలోని 6 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించగా 1691 మంది హాజరయ్యారు. 559 మంది గైర్హాజరయ్యారు. వీరిలో బాలురు 939 మంది, బాలికలు 752 మంది పరీక్ష రాశారు. అత్యధికంగా విజయనగరంలో 90.7 శాతం హాజరు నమోదు కాగా బొబ్బిలిలో 85.2 శాతం, గజపతినగరంలో 82.9 శాతం హాజరు నమోదైంది. పరీక్ష ఏర్పాట్లను జిల్లా కన్వీనర్ జె.ఆశారమణి పర్యవేక్షించారు. పరీక్ష కేంద్రాల వద్ద అధికారులు మౌలిక సదుపాయాలు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు.

గంగపుత్రులకు అండ



తిప్పలవలస తీరం

- జిల్లాలో 1634 మంది మత్స్యకారులకు డీజిల్ రాయితీ
- లీటరుకు రూ.9 చొప్పున నిధుల చెల్లింపు
- మత్స్యకార భృతి రూ.10 వేల నుంచి రూ.20వేలకు పెంచుతామని మేనిఫెస్టోలో వెల్లడి
- ఆనందంలో మత్స్యకారులు

పూసపాటిరేగ: సముద్రమే సర్వస్వంగా జీవిస్తున్న మత్స్యకారులకు ప్రభుత్వం అండగా నిలిచింది. సముద్రంలో ఇంజిన్ బోట్లతో వేట సాగించే పూసపాటిరేగ, భోగాపురం మండలాల్లోని మత్స్యకారులకు డీజిల్ రాయితీని లీటరుకు రూ.9 చొప్పున ఇప్పటికే చెల్లించింది. 1634 మంది లబ్ధిదారుల ఖాతాలకు రూ.1.81 కోట్ల నగదును జమచేసింది. మరోవైపు వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు అందించే భృతిని రూ.10వేల నుంచి రూ.20వేలకు పెంచుతూ వైఎస్సార్‌సీపీ ఎన్నికల మేనిఫెస్టోలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొనడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఆయన మాట ఇస్తే నెరవేర్చుతారని మత్స్యకారులు చెబుతున్నారు. గతంలో రూ.4వేలు ఉన్న వేట నిషేధ భృతిని రూ.10 వేలుకు పెంచినది జగన్‌మోహన్‌రెడ్డేనని గుర్తుచేసుకుంటున్నారు. మత్స్యకారులకు రూ.2 లక్షలు ఉన్న ప్రమాద బీమాను ప్రభుత్వం రూ.10 లక్షలకు పెంచింది. 50 ఏళ్ల వయసుకే మత్స్యకారులకు పింఛన్ అందజేస్తోంది. తాజాగా భృతి పెంచడం వల్ల ఐదేళ్లకు రూ.లక్షమేర లబ్ధికలగనుందని మత్స్యకారులు సంతోషపడుతున్నారు.

జీవన భరోసా



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత మత్స్యకారులు జీవితాల్లో సమూలమైన మార్పులు వచ్చాయి. గత ప్రభుత్వ హయాంలో మత్స్యకారులకు ఎలాంటి మేలు జరగలేదు. వేట నిషేధ సమయంలో ఇచ్చే భృతి రూ.4వేల కోసం ఎదురుచూడాల్సి వచ్చేది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత రాయితీలు, సంక్షేమ పథకాలు ఠంచన్‌గా అందుతున్నాయి. జీవన భరోసా కలిగింది.
– బి.దాసు, మత్స్యకారుడు, చింతపల్లి

క్లుప్తంగా

స్వీప్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్



పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

విజయనగరం అర్బన్: జిల్లాలో ఓటింగ్ శాతాన్ని పెంచడం, శతశాతం ఓటింగ్ నమోదు చేయించే దిశగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నాగలక్ష్మి ప్రత్యేక చర్యలు చేపట్టారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటర్లను చైతన్య పరిచేందుకు కృషి చేస్తున్నారు. ఇప్పటికే పింఛన్ దారులు, దివ్యాంగులు, హిజ్రాలు, యువత కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఓటు గొప్పదనాన్ని వివరిస్తూ కలెక్టరేట్ వద్ద సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేశారు. మోడల్ పోలింగ్ బూత్ ఏర్పాటు చేసి, ఓటింగ్ ప్రక్రియపై పూర్తి స్థాయి అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నారు. ఫ్లాష్ మాబ్ ద్వారా పెద్ద ఎత్తున యువతను ఆకర్షించి, ఓటు వేయడం పౌరుల బాధ్యతగా ఉద్బోధించారు. స్వీప్ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు, ప్రచార కార్యక్రమాన్ని ఉధృతం చేసేందుకుగాను ప్రత్యేకంగా రూపొందించిన పోస్టర్లను శనివారం తన చాంబర్లో కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ పోస్టర్‌లను అన్ని సచివాలయాల్లో ఆర్టీసీ బస్సుల్లో, గ్రామాల్లో అంటించి ఓటర్లలో అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, డీఆర్‌ఓ ఎస్డీ అనిత, స్వీప్ నోడల్ అధికారి, హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సిజేరియన్లు అధికంగా చేస్తే చర్యలు

- ఇన్‌చార్జి డీఎంహెచ్‌ఓ డాక్టర్ రాణి

విజయనగరం ఫోర్ట్: ప్రైవేటు ఆస్పత్రుల్లో సిజేరియన్లు అధికంగా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్‌చార్జి డీఎంహెచ్‌ఓ డాక్టర్ కె.రాణి తెలిపారు. జిల్లాలో ఉన్న ప్రైవేటు ఆస్పత్రుల్లో సిజేరియన్ ప్రసవాలపై ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలని కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ వెంకటేశ్వరరావు ఆదేశించినట్టు చెప్పారు. ఏప్రిల్, మే నెలలో ఎండల తీవ్రత కారణంగా అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నందున ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాల వారు మాక్ డ్రిల్ నిర్వహించాలన్నారు. ప్రతి ఆస్పత్రి వారు ఫైర్ ఎన్‌ఓసీ విషయంలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. షార్ట్ సర్క్యూట్ కాకుండా ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలన్నారు.

లక్షా 40వేలు పట్టివేత

విజయనగరం క్రైమ్: ఎటువంటి ఆధారాల్లేకుండా లక్షా 40వేలు నగదును పట్టుకెళ్తున్న వ్యక్తిని స్పెషల్ ఫ్లెయింగ్ స్క్వాడ్ పోలీసులు శనివారం అదుపులోకి తీసుకుని నగదును సీజ్ చేశారు. ఈ మేరకు టూటౌన్ సీఐ కోరాడ రామారావు అందించిన వివరాలిలా ఉన్నాయి. స్థానిక అయ్యకోనేరు సమీపంలో చిల్లపేట నుంచి వస్తున్న శ్రీనివాస్ అనే వ్యక్తి ఎటువంటి ఆధారాల్లేకుండా లక్షా 40వేలు నగదు పట్టుకుని వెళ్తుండగా స్పెషల్ ఫ్లెయింగ్ స్క్వాడ్ అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద ఎటువంటి ఆధారాలు లేకపోవడంతో ఆ నగదును సీజ్ చేశారు. జిల్లా గ్రీవెన్స్ కమిటీ వద్ద పెడతామని సీఐ తెలిపారు.

మద్యం మత్తులో సర్వజన ఆస్పత్రి ఉద్యోగి

విజయనగరం ఫోర్ట్: ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి మద్యం సేవించి తాత్కాలిక పద్ధతిపై పని చేస్తున్న ఓ ఉద్యోగి విధులకు హాజరయ్యాడు. సదరు ఉద్యోగి ఓపీ విభాగంలో పని చేస్తున్నాడు. ఓపీ చీటి కావాలని రోగులు అడగగా ఉద్యోగి నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో వారు ఆస్పత్రి అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆస్పత్రి అధికారులు వెంటనే సిబ్బందితో అతన్ని ఆస్పత్రిలో చేర్పించి బ్లడ్ శాంపిల్ తీశారు. ఇదే విషయాన్ని ఆస్పత్రి ఆర్‌ఎంఓ డాక్టర్ ఎస్.సురేష్‌బాబు వద్ద సాక్షి ప్రస్తావించగా మద్యం సేవించి ఉద్యోగి ఒకరు వచ్చారని, నిర్ధారణ కోసం అతని నుంచి రక్త నమూనాలు తీసి విశాఖపట్నంలోని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించనున్నట్టు చెప్పారు.

చికెన్

బ్రాయిలర్


లైవ్	డ్రెస్‌డ్	స్కిన్‌లెస్
₹140	₹250	₹260



కాంట్రాక్ట్ లెక్చరర్ల జీవితాల్లో..

వేతన వెలుగులు

- అధికారంలోకి రాగానే వేతనాలు పెంచిన సీఎం జగన్
- జీఓ 114తో రెగ్యులర్ ఉత్తర్వులు
- జిల్లాలో 184 మందికి లబ్ధి



రాజాం : ప్రభుత్వ కళాశాలల్లో ఎంతో కాలంగా కాంట్రాక్ట్ లెక్చరర్లుగా పని చేస్తున్న వారు తమను రెగ్యులర్ చేయాలని టీడీపీ పాలనలో చేసిన రోదనలు ఆ పార్టీ పట్టించుకోలేదు. కనీసం వారి వేతనాలు కూడా పెంచలేదు. టీడీపీ పాలనలో చాలీచాలని వేతనాలతో కాలం నెట్టుకొచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ కాంట్రాక్ట్ లెక్చరర్ల సమస్యలు తెలుసుకున్నారు. చంద్రబాబు హయాంలో వీరికి నెలకు రూ.27,100లు ఉండగా జగన్‌మోహన్‌రెడ్డి ఒకేసారి వీరి జీతాలను 57,100లకు పెంచారు. దీంతో వీరి జీవితాల్లో నూతనోత్సాహం వచ్చింది. ప్రభుత్వ కళాశాలల్లో కాంట్రాక్ట్ లెక్చరర్లు, గెస్ట్ ఫ్యాకల్టీగా చేరేందుకు డిమాండ్ పెరిగింది. ఇదే సమయంలో ప్రభుత్వం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ద్వారా వచ్చిన వినతులు పరిశీలించి రెగ్యులర్ చేసేందుకు ఏర్పాట్లు చేసింది. జీఓ నంబరు 114ను విడుదల చేస్తూ కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులర్ చేసేందుకు గతేడాది సెప్టెంబర్ 20న రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. 2014 జూన్‌కు ముందు నుంచి పని చేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లు అంతా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయంతో రెగ్యులర్ కానున్నారు.

జిల్లాలో 184 మందికి లబ్ధి

జిల్లా వ్యాప్తంగా 146 మంది కాంట్రాక్ట్ జేఎల్‌లు పని చేస్తున్నారు. వీరంతా సీఎం తీసుకున్న నిర్ణయం ప్రకారం రెగ్యులర్ కానున్నారు. వీరితో పాటు ఈ జీఓ పరిధిలోని డిగ్రీ కళాశాలల్లోని కాంట్రాక్ట్ లెక్చరర్లు కూడా రానున్నారు. వీరు జిల్లా మొత్తంగా 38 మంది వరకూ ఉన్నట్లు ఆ యూనియన్ గతంలో ఒక ప్రకటనలో పేర్కొంది. వీరందరి విద్యార్హత సర్టిఫికెట్లు, సీనియార్టీ, రిజర్వేషన్లు వంటి అన్ని పరిశీలనలు పూర్తి చేశారు. రెగ్యులర్ చేసే సమయంలో ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో తాత్కాలికంగా రెగ్యులైజేషన్ నిలుపుదల చేయగా, ఎన్నికల అనంతరం వీరంతా రెగ్యులర్ కానున్నారు. దీంతో వీరి వేతనం రూ.80వేలు దాటి అందడంతో పాటు టీఏ, డీఏలు, ఇతర ప్రభుత్వ అలవెన్సులు అందనున్నాయి. వీరంతా ఇప్పుడు ఆర్థిక భరోసాతో జీవిస్తున్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయంతో వీరి జీవితాల్లో కొత్త కాంతులు కనిపిస్తున్నాయి.

చాలా మంచి నిర్ణయాలు



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చాలా మంచి నిర్ణయాలు తీసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగం అనగానే అందరూ ఆశ్చర్యపడతారు. అవుట్‌సోర్సు, కాంట్రాక్ట్ ఉద్యోగాలు ఎప్పటికైనా పర్మినెంట్ అవుతాయని ఆలోచిస్తారు. గత ప్రభుత్వాలు కాంట్రాక్ట్ ఉద్యోగులును పట్టించుకోలేదు. జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం కాంట్రాక్ట్ ఉద్యోగులకు కొత్త జీవితాలు ప్రసాదించారు. వారు ఆర్థికంగా నిలదొక్కుకొనేలా చారిత్రాత్మక నిర్ణయం ప్రకటించారు.

– వంజరాపు నర్సింహులనాయుడు, రిటైర్డ్ గజిటెడ్ ఆఫీసర్, బొమ్మినాయుడువలస, రాజాం

ఉన్నత విద్యకు ప్రాణం



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు. ప్రభుత్వ కళాశాలల అభ్యున్నతికి, అక్కడ పని చేసే లెక్చరర్ల జీవన ప్రమాణాలు పెంచేందుకు కృషి చేశారు. కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులర్ చేయడమనేది సాహసోపేత నిర్ణయం. ఇటువంటి నిర్ణయాలు సాధారణ నేతలకు సాధ్యం కాదు. జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయంతో వేలాది మంది కాంట్రాక్ట్ లెక్చరర్లుకు కొత్త జీవితం ఏర్పడింది.

పొట్నూరు మొయ్యన్నాయుడు, రిటైర్డ్ హెచ్‌ఎం, ఉపాధ్యాయ సంఘ మాజీ నేత, చింతలపేట, సంతకవిటి

గొప్ప వరం



కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులర్ చేయడమనేది చాలా మంచి ఆలోచన. కాంట్రాక్ట్ లెక్చరర్లకు ఇదొక వరం. ఎంతో మంది చదువుకున్న యువతకు ఈ ప్రభుత్వం మీద, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మీద మంచి నమ్మకం ఉంది. లక్షలాది ఉద్యోగాలు భర్తీ చేశారు. లక్షలాది కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాలు రెగ్యులర్ చేశారు. ప్రభుత్వ వ్యవస్థలపై నమ్మకం కలిగించారు. మళ్లీ సీఎంగా వస్తే ఎంతో మంది నిరుద్యోగ యువతకు విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వస్తాయి.

– లావేటి రమేష్, రాజాం

వైఎస్సార్‌సీపీలో భారీగా చేరికలు



గుర్ల: మంత్రి బొత్స సత్యనారాయణ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన పెనుబర్తికి చెందిన తొమ్మిది కుటుంబాలు



రాజాం : దోసరిలో వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్



పక్కిలో వైఎస్సార్ సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే శంబంగి తదితరులు



వైఎస్సార్ సీపీ కార్యాలయంలో యాత వీధికి చెందిన వారితో ఎమ్మెల్యే శంబంగి, పరిశీలకుడు మావుడి తదితరులు



ఎమ్మెల్యే శ్రీనివాసరావు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన ముషిడిపల్లి నేతలు

రాజాం : మండలంలోని దోసరి పంచాయతీకి చెందిన టీడీపీ కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో శనివారం చేరాయి. ఈ పంచాయతీలో టీడీపీ ప్రధాన కార్యకర్తలుగా వ్యవహరించిన కరణం శ్రీనివాసరావు, కరణం గణేష్, శివ్వాపు దుర్గారావు, డొక్కర కొండలరావు, కొప్పిశెట్టి దాలిరాజు, గలావిల్లి రామస్వామి, శివ్వాపు గణపతి, రాము, దమరసింగు అప్పన్న, గొర్లె మహేశ్, విశ్వేశ్వరరావు తదితరులతో పాటు మరో 50 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. పార్టీ రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్ సమక్షంలో వీరంతా పార్టీ కండువా కప్పుకున్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై తమకెంతో నమ్మకం ఉందని, పార్టీలకు అతీతంగా అన్ని ప్రాంతాలు, అన్ని వర్గాలు అభివృద్ధి జరుగుతుందని పార్టీలో చేరిన వారంతా వెల్లడించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ దోసరి పంచాయతీ ఈ ఐదేళ్లలో ఎంత అభివృద్ధి చెందిందో, అంతే స్థాయిలో మళ్లీ అభివృద్ధి చేసి, గ్రామంలో సమస్యలు పూర్తిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ రాజాం రూరల్ అధ్యక్షుడు లావేటి రాజగోపాలనాయుడు, జెడ్పీటీసీ బండి నర్సింహులు, వైస్ ఎంపీపీలు యాలాల వెంకటేష్, నక్క వర్షిణి, దోసరి సర్పంచ్ తులసినాయుడు, ఎంపీటీసీ వాసు, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు కోనారి అప్పారావు, కంచరాం ఎంపీటీసీ రాంబాబు, మాజీ ఎంపీటీసీ సామంతుల వెంకటప్పలనాయుడు, జేసీఎస్ కన్వీనర్ కామోదుల శ్రీనివాసరావు, ఆల్తి రాంబాబు, ముదిలి జనార్ధనరావు తదితరులు పాల్గొన్నారు.

75 కుటుంబాలు చేరిక

బొబ్బిలి: మండలంలోని పక్కిలో టీడీపీ పార్టీ నుంచి 25 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరగా బొబ్బిలి పట్టణంలోని యాతవీధికి చెందిన 50 కుటుంబాలు కూడా వైఎస్సార్ సీపీలో చేరాయి. పక్కిలో ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు స్వగృహానికి వచ్చిన బోదల లక్ష్మి, శంబంగి ధనుంజయ నాయుడు, మాజీ నీటి సంఘం అధ్యక్షుడు తెంటు సీతంనాయుడు తదితరుల ఆధ్వర్యంలో శనివారం ఉదయం 25 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ శంబంగికి అండగా ఉండి ఆయన గెలుపునకు కృషి చేస్తామని చెప్పారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ జేసీఎస్ ఇన్‌చార్జి శంబంగి వేణుగోపాలనాయుడు తదితరులున్నారు.

యాతవీధి నుంచి ర్యాలీగా వచ్చి

పట్టణంలోని యాతవీధి నుంచి ఎం.దుర్గారావు, ఎం.తులసి ఆధ్వర్యంలో 50 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరాయి. వీరంతా యాత వీధి నుంచి ర్యాలీగా వచ్చి వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడును కలసి తాము వైఎస్సార్‌సీపీలో చేరుతున్నట్టు ప్రకటించారు. ఎమ్మెల్యే వారికి కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు మాట్లాడుతూ మే 1న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బొబ్బిలి ఎన్నికల ప్రచార సభకు వస్తున్నారని, సభను ద్విగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు. పరిశీలకులు మావుడి శ్రీనివాసనాయుడు మాట్లాడుతూ కొత్త తరహా రాజకీయ పరిపాలనకు తెర తీసిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే ప్రజలంతా మద్దతు పలుకుతున్నారన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీ కృష్ణారావు, రాష్ట్ర ఆర్థిక మండలి మాజీ సభ్యులు తూముల భాస్కర రావు, పట్టణ అధ్యక్షుడు చోడిగంజి రమేష్‌నాయుడు, జేసీఎస్ పట్టణ ఇన్‌చార్జి రేజేటి ఈశ్వరరావు(విసు), కౌన్సిలర్ ఎస్.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సొంత గూటికి...

శృంగవరపుకోట: మాయమాటలు నమ్మి మోసపోయిన వైఎస్సార్‌సీపీ నేతలు తిరిగి సొంత గూటికి వచ్చారు. ముషిడిపల్లి గ్రామ సర్పంచ్ సోలుబొంగు దారప్ప, మాజీ సర్పంచ్‌లు సోలుబొంగు కనకం, వర్రి సత్యారావు తదితరులు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు సమక్షంలో శనివారం వైఎస్సార్‌సీపీలో మళ్లీ చేరారు. వీరిని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే హైమావతి, మండల పార్టీ అధ్యక్షుడు మోపాడ కుమార్, స్టేట్ ఫోక్ అకాడమీ డైరెక్టర్ వాకాడ రాంబాబు పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ వైస్ ఎంపీపీ ఇందుకూరి సుబ్బలక్ష్మి తదితరులు విజయవాడ దర్శనానికి వెళ్తున్నాం అని చెప్పి తమను తీసుకెళ్లి తెలుగుదేశం పార్టీలో చేర్పించారన్నారు. జగన్‌ను ముఖ్యమంత్రి చేయటం కోసం ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు నాయకత్వంలో, పూర్వం మాదిరిగా మంత్రి బొత్స సత్యనారాయణ సూచనలతో పార్టీ కోసం పనిచేస్తామని చెప్పారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమాన్ని వారేమే నడిపించారు.

మేమంతా వైఎస్సార్‌సీపీతోనే..

గుర్ల: మండలంలోని పెనుబర్తికి చెందిన గుషిడి మణికంఠ, చల్ల రమేష్, చింతపల్లి అప్పలనాయుడు, రెడ్డి సతీష్, అంబల్ల సత్యనారాయణ, చల్ల శ్రీనివాసరావు, తాడేల మురళి, తుమ్మగుంటి అప్పలనాయుడు, తుమ్మగుంటి గోవింద వైఎస్సార్ సీపీతోనే మేమంతా ఉన్నట్లు తెలియజేసారు. టీడీపీ నాయకులు తమకు ఇష్టం లేకుండా ప్రలోభాలకు గురు చేసి టీడీపీ కండువాలు వేసారని తెలిపారు. వీరందరు మంత్రి బొత్స సత్యనారాయణ సమక్షంలో జమ్ముపేటలోని ఎన్నికల ప్రచారంలో శనివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలోకి ఆహ్వానించిన వారిలో స్థానిక నేతలు తుమ్మగుంటి పరమేష్, రెడ్డి అచ్చుత్, అంబల్ల చిన్నారావు ఉన్నారు.

గడ్డివాముల దగ్ధం



అగ్ని ప్రమాదంలో కాలి బూడిదయిన గడ్డి వాములు

గజపతినగరం: మండలంలోని పాతశ్రీరంగరాజపురం గ్రామంలో శనివారం జరిగిన అగ్నిప్రమాదంలో ఎనిమిది గడ్డివాములు కాలిపోయినట్లు ఇన్‌చార్జి ఫైర్ ఆఫీసర్ డి.రాజేష్ తెలిపారు. గ్రామానికి చెందిన లోగీశ పెద్ద సన్యాశి, బలరాం, పాపారావు, సన్యాశిరావు, శంకరరావు, సత్యారావు, కాముడు, వెంకటరమణలకు చెందిన గడ్డివాములు ప్రమాదంలో కాలిపోయాయి. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసినట్లు చెప్పారు. గడ్డివాముల విలువ 40వేలు రూపాయలు ఉంటుందని అధికారులు తెలిపారు. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని రాజేష్ తెలిపారు.

WANTED TEACHERS
To Teach Primary (All Subjects), and High school (All Subjects) at all of our Branches Interested and Eligible Candidates Can Walk in On 29-04-2024 by 9AM at Main campus with Certificates. Fluency in English is must.
Main Campus: Duppada, Ayyannapeta "y" Jn Vizianagaram
East Branch: ASR Nagar-5, Pedathadivada
Contact: 8520033335, E-mail Id: tnsvzm2010@gmail.com
THE GUNTUR'S NATIONAL SCHOOL
Cantonment and Pedathadivada, Vizianagaram

ప్రమాదంలో మానవ జీవితం

- గిరిజన యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ టీవీ కట్టిమణి



సదస్సులో అతిథులతో కేంద్రీయ గిరిజన యూనివర్సిటీ వీసీ టీవీ కట్టిమణి, విద్యార్థులు

విజయనగరం అర్బన్: వాతావరణంలో వస్తున్న మార్పుల కారణంగా భూ సంరక్షణ మానవ మనుగడకు సవాల్ విసురుతోందని కేంద్రీయ గిరిజన యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ టీవీ కట్టిమణి అన్నారు. ప్రపంచ ధరిత్రి దినోత్సవం 2024 థీమ్ ప్లానెట్ వర్సెస్ ప్లాస్టిక్ అనే అంశంపై స్థానిక యూనివర్సిటీ ప్రాంగణంలో శనివారం నిర్వహించిన సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో రాబోయే కొద్ది కాలంలో నీటి సంక్షోభాన్ని సృష్టించవచ్చునని అన్నారు. ఈ కారణంగా భూమిపై ప్రజల మధ్య అంతర్గత యుద్ధాలు, సంఘర్షణలను దారితీసే అవకాశం ఉందన్నారు. అలాగే భూమి మీద ప్లాస్టిక్ వినియోగం రోజు రోజుకు ఎక్కువవుతోందని దీనివల్ల పర్యావరణం చాలా విపత్కర పరిస్థితులు ఎదుర్కోవలసి వస్తుందని అన్నారు. దీన్ని నివారించడానికి జీవన శైలి మార్పు అవసరమని పిలుపునిచ్చారు. ముఖ్యఅతిథిగా హాజరైన పంజాబ్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ రాఘవేంద్ర పి.తివారి మాట్లాడుతూ పురుగు మందులు, రసాయనిక ఎరువులు వాడటం వలన లిథోస్పియర్, హైడ్రోస్పియర్ మరియు అట్మాస్పియర్ నాణ్యత దెబ్బతింటుందన్నారు. నేల, గాలి, నీటి నాణ్యతను కాపాడేందుకు భవిష్యత్ తరాలకు అందించేందుకు ప్రజలు ప్రయతించాలని సూచించారు. కాలుష్య నివారణ, పర్యావరణాన్ని పరిరక్షణకు విద్యార్థి స్థాయి నుంచి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను ముఖ్యఅతిథి అందజేసారు. అనంతరం ముఖ్యఅతిథిని ఘనంగా సత్కరించారు. జియాలజీ హెచ్‌ఓడీ డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ ప్రసాద్ మన్నాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ టి.శ్రీనివాసన్, డీన్ ప్రొఫెసర్ శరశ్చంద్రబాబు, పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ ఎస్‌బీకే పాడే, డాక్టర్ పి.శ్రీదేవి, డాక్టర్ బి.కోటయ్య, డాక్టర్ ఏపీ అప్పాసాబ్, అధ్యాపకులు, అధ్యాపకేతర ఇబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

COACHING CENTER
■ Coaching Centre 10th & Inter Fail విద్యార్థులకు 100% పాస్ గ్యారంటీ కోచింగ్ 12years Exp. Faculty ; 100% Result సాధించిన సంస్థ 9392733188, 7013212150 [S- 1235761]

FLAT FOR SALE
■ విజయనగరం సిటీలో గంట స్తంభం నుంచి 2 కిలోమీటర్ల దూరంలో కేవలం 30 లక్షలకు ఇండివిడ్యుల్ లగ్జరీ డబల్ బెడ్ రూమ్‌ఇల్లు సకల సౌకర్యాలతో 130 గజాలు 900 SFT వివరాలకు 9143143818 [S- 1235970]
■ విజయనగరం పూల్‌బాగ్ స్వామి లేవుట్‌లో శ్రీశ్రీనివాస రెసిడెన్సి నందు East Facing FLAT 2100 SFT, 3BHK, UDS 84Sq.yards.1st ఫ్లోర్, 2 కార్ పార్కింగ్స్ సదుపాయంతో అమ్మకమునకు కలదు.Cont. 9492222074, 9398936707 [S- 1235966]
■ Booking open 2 B/R Flat 1000 Sft. 25 Lakhs. Loan can be arranged at Vasavi Layout. Near Ayyannapeta. Vizianagaram. Ph : 63035 11633, 90524 51919 [V- 823780]

PLOT FOR SALE
■ విజయనగరం, సెంచూరియన్ యూనివర్సిటి దగ్గర, రొళ్ళవాక రోడ్డు, తారు రోడ్డు పేసింగ్ బిట్ 100 గజాల స్థలం అమ్మకమునకు కలదు. Cont: 9000544365 [S-1235968]
■ ఫ్లాష్.. ఫ్లాష్... 5,00,000/- కే విజయనగరం సిటీలో అన్ని డవలప్‌మెంట్స్‌తో ఇళ్ళ స్థలాలు. ఈ అవకాశం కొద్దిరోజులు మాత్రమే. ✆ : 90309 64482. [V- 701]
■ విజయనగరం Ring రోడ్డుకు 1/2 KM పరిధిలో, 60 అడుగుల తారురోడ్డుకు అనుకుని 900 చ॥గ॥ల స్థలం అమ్మకం. చ॥గ॥ Rs. 20,000/- ✆ 94404 34781 / 77318 97899 [B-3379]

LAND FOR SALE
■ మామిడితోట అమ్మకం: విజయనగరం జిల్లా మెరకముడిదం మండలంలో 5 ఎకరాలు, 7 ఎకరాలు & 10 ఎకరాలు అమ్మకం. ఎకరం 26 లక్షలు ✆ 94404 34781 / 77318 97899 [B-3381]

■ విజయనగరం to గజపతి నగరం High-way JNTU & Medical కాలేజీ Jn 1 KM పరిధిలో 2 ఎకరాల మామిడితోట అమ్మకం. ✆ 98494 48257 / 77318 97899 [B-3378]

FOR RENT
■ పాలకొండలో ఉన్న డాక్టర్ సి.ఎల్.నాయుడు కళ్యాణ మండపం అద్దె కొరకు గానీ లీజు కొరకు గానీ కావలసిన వాళ్లు సంప్రదించగలరు. కాంటాక్ట్ నెంబర్: 9440631123 [S- 1260599]

FOR RENT/ SALE
■ పాలకొండలో ఉన్న డాక్టర్ సి.ఎల్.నాయుడు కళ్యాణ మండపాలకు అనుకుని ఒక్కొక్క అంతస్తు 9000 చదరపు అడుగులు చొప్పున ఉన్న 3 అంతస్తుల భవనం బ్యాంకులు, ఆఫీసులు, వాణిజ్యపరమైన అవసరాలకు అద్దె/ అమ్మకమునకు కలదు. కావలసిన వాళ్లు సంప్రదించగలరు. కాంటాక్ట్ నెంబర్: 9440631123 [S- 1260600]

HOUSE FOR SALE
■ బొబ్బిలిలో రావుగారి వీధిలో దాదాపు 385 చ॥గ॥, స్థలంలో ఆధునిక సౌకర్యాలతో నిర్మించిన 5 బెడ్ రూమ్‌ల ఇల్లు అమ్మకానికి ఉంది. Ph: 7989650586 [HA-00435]

BUSINESS OFFER
■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్ పేపర్ ప్లేట్స్ & LED మిషిన్స్‌పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు. 9310515624, 8800496710 [G-1468]

ASTROLOGY
■ శ్రీ గాయత్రీ దేవి జోతిష్య పీఠం : S.V. శాస్త్రి గారు గత 20 సం॥లుగా VZM లో స్థిరపడి ఉన్నారు. మీ ప్రేమ, వివాహం, సంతానం, ఆరోగ్యం, స్త్రీ, పురుషులకు ఎటువంటి సమస్యలకైనా శాశ్వత పరిష్కారం చేయబడును. Opp. భాష్యం స్కూల్, VZM. ఫోన్ : 97017 78711 [V- 1810]

WANTED
■ WANTED TEACHERS. English, Hindi, Biology Teachers High School, Chinthalavalasa, near 5th APSP. Contact: 9502869067, 9705825383 [S-1235969]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9985193111,9573633520. [M-1233969]
■ S. కోటకి దగ్గరలో గల బొద్దాం వద్ద రిసార్ట్‌లో వాచ్‌మేన్ గా పనిచేయుటకు ఫ్యామిలీ కావలెను. ✆ : 91547 99799, 91547 88788 [V- 11953]
■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్స్ 3500/- మీ పేరు, అడ్రస్ కాల్/ వాట్సప్ చేయగలరు. 90596 63584, 95026 15217 [M-1185051]
■ కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్లని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15000-40000, ఫ్రీ రూమ్+భోజనం. Hyd. Ph:7995365999 [HA-70]
■ హైదరాబాద్‌లో ఒంటరిగా నివసిస్తున్న ఒక వృద్ధుడికి ఇంటి పనిచేయడానికి ఏ బాదరా బందీ లేని 45 సంవత్సరాల వయస్సు గల ఒక మహిళ కావలెను. Ph: 6309331047 [HA-14258]
■ గృహిణులకు శుభవార్త: ఇంటి వద్ద నుండే కంప్యూటర్ శిక్షణ పొంది, ప్రముఖ సంస్థలలో Work From Home ఉద్యోగాలు సాధించండి. Ph: 9063782378/ 9063601737 [HA-1106]
■ హైదరాబాద్‌లో కొత్తగా ప్రారంభించిన ఫుడ్ బిజినెస్ కొరకు ఫ్రాంచైజ్ మరియు ఇన్వెస్టర్స్ (పెట్టుబడిదారులు) కావలెను. Ph: 8500854710 [H-799745]
■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ:18K. Ph: 9640400073 / 9160900024 [HA-78]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.